## హైదరాబాద్‌కు వెళ్లిన
# నూతన ఉపాధ్యాయులు..

**గద్వాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** జిల్లాలో నూతనంగా ఎంపికైనా ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నాట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా ఎంపికైన 172 ఉపాధ్యాయ అభ్యర్థులలో 141 మంది అభ్యర్థులు బుధవారం హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో జరిగే నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డి.ఓ.సి నుండి ఉదయం నాలుగు ప్రత్యేక బస్సుల్లో అందరినీ హైదరాబాద్ కి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రయాణ సమయంలో అభ్యర్థులకు భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నరసింగ రావు, ఈ.డి.ఎస్.సి రమేష్ బాబు, యం.ఈ.ఓలు సురేష్, హంపయ్య, శాంతి రాజ్, రామకృష్ణ, నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్ కు వెళ్లిన నూతన ఉపాధ్యాయులు

# హైదారాబాద్‌కు కొత్త టీచర్లు

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 09 ప్రభాతవార్త :** డీఎస్సీ పరీక్షల్లో టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నేడు నియామక పత్రాలు అందుకునేందుకు హైదరాబాదుకు బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అభ్యర్థులను మూడు ప్రత్యేక బస్సుల్లో జెండా ఊపి సాగనంపారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. వనపర్తి జిల్లా నుండి మొత్తం మూడు బస్సుల్లో 123 మంది ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఏఓ భాను ప్రకాష్, తహశీల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

## వంద సభ్యత్వాలు చేయించిన
# వారికే స్థానిక సంస్థల్లో అవకాశం..

**కొత్తకోట 11వ వార్డులో సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో**

**మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**కొత్తకోట అక్టోబర్ 09 ప్రభాతవార్త :** స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే యువకులు కచ్చితంగా 100కు పైగా సభ్యత్వాలు చేయించాలని మహబూబ్‌గనర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట పట్టణ కేంద్రంలోని శాంతి నగర్ కాలనీ 11వ వార్డు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథులుగా హాజరయ్యారు. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోడీ వైపు చూస్తుందని అన్నారు. బీజేపీ పార్టీ చరిత్రలో నిలుస్తుందని సూచించారు. అనంతరం సభ్యత్వా ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ భరత్ భూషణ్, కొత్తకోట మండల అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, కొత్తకోట పట్టణ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, పబ్బ నరేందర్ , దాబా శ్రీనివాస్ రెడ్డి, నారాయణమ్మ, వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజారాం, వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజ వర్దన్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## పేదింటి ఆడపడుచులకు
# ఈ పథకం గొప్ప వరం...

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పేద, మధ్య తరగతి**

**కుటుంబాలకు అండ : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:**పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం గొప్ప వరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను రూపుమాపేందుకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన సుమారు 350 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. అదే విధంగా పేదింటి ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నగా, మేనమామగా కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం చెక్కులను వారి కుటుంబాలకు అందించి అండగా నిలుస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు. కల్వకుర్తి, ఉమ్మడి వెల్దండ మండలాల్లోని 120 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఇందిరానగర్ కాలనీలో దుర్గాదేవీ మండపం వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం...

**హామీలన్నీ నెరవేరుస్తాం:మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**ఆత్మకూరు అక్టోబర్ 09 ప్రభాతవార్త :** గత శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకుంటామని ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిశ్చయంతో పనిచేస్తుందని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తామని – మిగతా4లో..



చెక్కులు పంపిణీ చేస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

## మెడికల్ కళాశాలను పరిశీలించిన ఇంజనీర్ల బృందం

**నారాయణపేట టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త :** రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు బుధవారం టీజీ ఎంఐడిసి ఇంజనీర్ల బృందం మండలంలోని అప్పక్‌పల్లి వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించింది. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.రాంకిషన్‌తో కలిసి టిజి ఎంఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్‌కుమార్, ఎస్ఈ సురెందర్‌రెడ్డి, ఈఈ జైపాల్‌రెడ్డిలు కళాశాల భవన సముదాయాన్ని చూశారు.కళాశాలలో వివిధ విభాగాలఏర్పాటు,అవసరమైన పరికరాలు,కల్పించాల్సిన వసతుల గురించి చర్చించారు.అదే ఆవరణలో నర్సింగ్ కళాశాల నిర్మాణం విషయాన్ని చీఫ్ ఇంజనీర్ దేవేందర్‌కుమార్ ప్రస్తావించారు. త్వరలోనే చిన్నపిల్లలు,తల్లులకు –మిగతా4లో..



కళాశాలను పరిశీలిస్తున్న ఇంజనీర్ల బృందం


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట


## అట్టహాసంగా బతుకమ్మ
# సంబరాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 09 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరై అక్కడి బంతిపూల బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహిళలు అందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మహిళలను ఉత్సాహపరుస్తూ వారి అడుగులో అడుగేసి బతుకమ్మ పాటలకు చూడముచ్చటగా ఆటలాడారు. జిల్లా అధికారులు కూడా మహిళలతో పాటు బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచారు. అందరితో కలిసి వారు సందడి చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ కెవివి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, డిపిఓ పార్థసారథి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రానాయక్, బిసి సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, కలెక్టరేట్ ఏఓ శంకర్, సునిత, కౌన్సిలర్లు సరితా, వరలక్ష్మి, నారాయణమ్మ, మున్సిపల్ ఆర్పీలు, డిఆర్‌డిఓ మహిళా సంఘాల సభ్యులు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, ఆర్టీసి మహిళా ఉద్యోగులు, కలెక్టరేట్ నుండి మహిళలు, టిఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎస్ఈటి ఎస్‌పిడిసి ఎల్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.



బతుకమ్మను ఎత్తిన కలెక్టర్ విజయేందిర బోయి



బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

## దసరా ఘనంగా
# జరుపుకోవాలి..

- ప్రతి కుటుంబం విధిగా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ఆశా కార్యకర్తలకు ఎమ్మెల్యే దసరా కానుక



ఆశా కార్యకర్తలకు దసరా కానుక అందజేస్తున్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 09 ప్రభాతవార్త :** దసరా పండగను అందరూ ఘనంగా జరుపుకోవాలని,మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆశా కార్యకర్తలకు ఎమ్మెల్యే చిరుకానుకను ఆశాకార్యకర్తకు అందజేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ మీకు వృత్తిపట్ల అంకితభావం ఎక్కువ అని, మీరు శ్రమజీవులు అని,మీరు నిర్వర్తిస్తున్నవిధులు గొప్పవని ఆయన కితాబు ఇచ్చారు. ఇలాగే మీరు కష్టపడి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని,మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్క కుటుంబం విధిగా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, కౌన్సిలర్ మోతిలాల్, లతశ్రీ, లక్ష్మణ్ నాయక్, రబియా అంజద్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లీడర్ రఘు, మోయిస్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మేజర్ గ్రామ పంచాయతీలో
# ఒక గ్రంథాలయం..

- ప్రతి మెటీరియల్స్‌ను అందుబాటులోకి తెస్తాం
- రాబోయే ఎన్నికల్లో మనసత్తా చూపించాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- అట్టహాసంగా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 09 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ప్రతి మేజర్ గ్రామ పంచాయతీలో ఒక గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రంథాల సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని, అందుకే బిసి వర్గానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడుగా నియమించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో కాపాడేందుకు ఎంతో మంది సీనియర్లు కృషి చేశారని, రాబోయే రోజుల్లో వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని, రాష్ట్రమంతా కూడా సీనియర్లకు పార్టీ పదవులు లభించే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆ రోజుల్లో బ్రిటిష్ పాలనకు, ఇక్కడి నిజాంకు వ్యతిరేకంగా గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి మన పాలమూరు బిడ్డ పల్లెర్ల హనుమంతరావని, పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా మెదక్ ఎంపిగా పని చేశారని, వారు ఈ జిల్లాలో గ్రంథాలయ ఉద్యమాన్ని చేసి, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి, నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అని, అలాంటి మహోన్నతమైన వ్యక్తిని గ్రంథాలయ ఛైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా, గుర్తు చేసుకోవడం, మళ్ళీ ఒకసారి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా మననం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. మున్సిపాలిటీ నుంచి 8% గ్రంథాలయాలకు కేటాయిస్తే ప్రతి గ్రామంలో, కాలనీల్లో గ్రంథాలయాలను స్థాపించి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, మారెపల్లి సురెందర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, నారాయణపేట గ్రంథాలయ ఛైర్మన్ వి.విజయకుమార్, మార్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అమరేందర్‌రాజు, అజ్మత్ అలీ, హన్వాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహెందర్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు ఫయాజ్, ఎస్సీ సెల్ సాయిబాబా, ఐఎన్‌టియుసి రాములుయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అవేజ్, చర్ల శ్రీనివాస్, శివప్రసాద్‌రెడ్డి, జెసిఆర్, పోతన్‌పల్లి మోహన్‌రెడ్డి, ధర్మపూర్ నర్సింహారెడ్డి, మహబూబ్‌నగర్ పురపాలక సంఘం కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు

## రుణమాఫీ కాని వారి
# వివరాలు ఇవ్వండి..

**రుణమాఫీ పొందిన రైతులందరికి రుణాలు ఇవ్వండి**

**ఎన్‌పీఏ ఖాతాల విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల,అక్టోబరు 09 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో రుణమాఫీ జరిగిన రైతుల్లో నూటికి నూరుశాతం మందికి మళ్లీ ఖరీఫ్ పంట రుణాలను అందించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి బ్యాంకర్లను కోరారు. రూ.2 లక్షలలోపు మాఫీ కాని రుణాలు, రూ.2 లక్షలకు పైబడి ఉన్న పంట రుణాల వివరాలను తనకు వెంటనే ఇవ్వాలని రుణమాఫీ వస్తుందన్న ఆశతో రుణ మొత్తాలు చెల్లించక ఎన్‌పిఎలుగా మారిన కారణంగా రుణమాఫీ కాని రైతుల ఖాతాల వివరాలను కూడా తనకు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేలా తాను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అనిరుధ్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం సూచించిన విధంగా రూ. 2లక్షలలోపు రుణాలు ఉన్నా రుణమాఫీ కాని అన్నిఖాతాల వివరాలు తనకు కావాలని కోరారు. ఎన్‌పిఎలుగా మారిన కారణంగా రుణమాఫీ జరగని రైతుల ఖాతాల వివరాలు కూడా తనకు ఇస్తే వాటి విషయం గురించి కూడా మాట్లాడి అలాంటి ఖాతాలకు చెందిన రైతులకు కూడా రుణాలు మాఫీ చేయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం రూ.2 లక్షలకు పైబడి రుణాలు కలిగిన రైతులకు – మిగతా4లో..

# చెరువులలో 50 లక్షల చేపల పెంపకం..

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారులకు చేయూత**

**అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల,అక్టోబరు 09 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మత్స్యకారులకు 100 శాతం సబ్సిడిపై చేపపిల్లలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కంసానిపల్లి మర్యాద చెరువు, లక్ష్మాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర చెరువులో 100 శాతం సబ్సిడిపై మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో చేప పిల్లలను ఎమ్మెల్యే చేతుల మీదుగా వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు మత్స్యకారులను ఆదుకోకుండా నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువు, కుంటలలో 50 లక్షల వరకు చేప పిల్లల పెంపకం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులను చేప పిల్లలను సొసైటీ లేని చెరువులో 100 శాతం సబ్సిడిపై పెంచే విధంగా అన్ని వనరులు కల్పించడం జరుగుతుందన్నారు మత్స్యకారులు పెంచిన చేపలు పట్టేందుకు వారికి తెప్పలు, వలలు, వాహనాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కంసానిపల్లి మర్యాద చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు మత్స్యకారులు, మాజీ సర్పంచ్ కర్నె లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా మత్స్యశాఖ ఏడి రజిత, మాజీ ఎంపిపి తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ రజిత మల్లేష్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ వెంకటయ్య, జిల్లా మత్స్యకారుల సంఘం నాయకులు పెబ్బేటి నిరంజన్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటి డైరెక్టర్ కట్ట శేఖర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ, మత్స్యకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



లక్ష్మాపూర్ వెంకటేశ్వర వెంకటేశ్వర చెరువులో చేపలు వదులుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**లక్ష్మాపూర్‌లో...**

మండలంలోని లక్ష్మాపూర్ వెంకటేశ్వర చెరువులో మత్స్యశాఖ వారు అందించిన చేప పిల్లలను బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా వదిలారు. మండలంలో అతిపెద్ద చెరువు కావడంతో ప్రత్యేక దృష్టితో చేప పిల్లల పెంపకానికి కృషి చేస్తానని, మత్స్యకారులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు. చేప పిల్లలను పెంచిన తర్వాత మత్స్యకారులు చేపలు పట్టుకోవడానికి తెప్పలు, వలలు, వాహనాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. చేప పిల్లల పంపిణీలో ఎమ్మెల్యేతో పాటు మత్స్యశాఖ జిల్లా ఎడి రజిత, మాజీ సర్పంచ్ పుష్ప గోవర్ధన్‌రెడ్డి, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటి డైరెక్టర్ సిరసన గండ్ల సురెందర్‌రావు, మత్స్యకారుల సంఘం నాయకులు నరసింహ, చిన్న వెంకటయ్య, తిరుపతయ్య, నాయకులు, స్థానిక మత్స్యకారులు రైతులు పాల్గొన్నారు. వెంకటేశ్వర చెరువు వరకు మార్గం సక్రమంగా లేకపోవడంతో ఎద్దుల బండి రహదారి గుండా ట్రాక్టర్‌పై అచ్చంపేట ఎమ్మెల్యేతో పాటు మండల నాయకులు, స్థానికులు ప్రయాణించవలసి వచ్చింది.

## రోడ్డు మరమ్మతు పనులు చేపట్టిన నాయకులు

**ఊట్కూర్, అక్టోబరు 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తిప్రాస్‌పల్లె గ్రామం నుంచి మక్తల్ వరకు గుంతలుగా ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. దాదాపుగా రూ.30 లక్షల వ్యయంతో ప్రారంభించినట్లు తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సహకారంతో నియోజకవర్గ ప్రజలు అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలతో పాలు పంచుకుంటూ నిరంతరం ప్రజల భాగస్వామ్యం అవుతూ ఆయా గ్రా మ ప్రజలకు రోడ్డుమార్గం ఇబ్బంది లేనట్లుగా మరమ్మతులు చేపట్టారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ధనుంజయ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కోకులింగం, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, మల్లేపల్లి అశోక్, ఆంజనేయులు, శంకర్, జలాల్ రామకృష్ణ, వెంకటేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

## ప్రజలకు పని కల్పించడమే లక్ష్యం..

**బిజినేపల్లి, అక్టోబరు 09 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అరికట్టి, ప్రజలకు పని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఏపిఓ మల్లికార్జున్ తెలిపారు. వట్టెం ఆర్‌అండ్‌ఆర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి పనుల గుర్తింపు కోసం గ్రామసభ నిర్వహించారు. ఏపిఓ మాట్లాడుతూ పథకం అమలులో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పనులను గుర్తించి గ్రామ పంచాయతీ ద్వారా తీర్మాణం చేసి పంపితే, అట్టి పనుల నిర్వహణ కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. గ్రామ సభలో 2025,26 సంవత్సరానికి గాను ఉపాధి పనుల ప్రణాళిక తయారీపై చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, ఉపాధి హామీ సిబ్బంది మాజీ సర్పంచ్ రమణి రాము, రామునాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులు

## సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు

**బిజినపల్లి, అక్టోబరు 09 ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి ప్రత్యేకత ఉంది. ఆయా గ్రామాల్లోని మండపాల్లో అమ్మవారు చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. పవిత్రమైన రోజు ఈ రోజు ఎవరైతే అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వవారికి అపారమైన జ్ఞాన సంపద కలుగుతుందని భక్తుల నమ్మకం. సృష్టి కార్యంలో తనకి తోడుగా ఉండేందుకు బ్రహ్మ సరస్వతిని సృష్టించాడని చెబుతారు. పరాశక్తి ఐదు రూపాల్లో సరస్వతి ఒకరు. సరస్వతీ అమ్మవారిని పూజిస్తే వాక్, బుద్ధి, వివేకం, విద్య, కళలు, విజ్ఞానం సిద్ధిస్తాయి. ఈ కార్యక్రమంలో ప్రమోద్, ఆనంద్, లక్ష్మి సొప్పరి మల్లేష్, జయకృష్ణ, జగదీష్, వివేక్, శివపర్శ యాది, ఖాజా, సంపత్, బాలసిద్ధు, రాఘవేందర్, చంటి, అఖిల్ భక్తులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్దే దేశాభివృద్ధి

**అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి బ్లాక్ కాంగ్రాస్ అధ్యక్షులు**

**పెబ్బేరు అక్టోబర్ 09 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ సొంత ఖర్చులతో చెంచువాడ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్దే దేశాభివృద్ధి అని, పాఠశాలలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దితే విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నాయకులుగా, గొప్ప విద్యావేత్తలుగా తయారయ్యి దేశాభివృద్ధికి కృషి చేస్తారని తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా చెంచువాడ పాఠశాలలో కంపచెట్లతో, చెత్త చెదారంతో, శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి మట్టిదిబ్బలును తమ స్వంత ఖర్చులతో తొలగించి పరిసరాలను అందంగా తయ్యారు చేసినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి చిన్న రాములు, అక్కి శ్రీనివాస్ గౌడ్ కు పాఠశాల యాజమాన్యం తరపున, పాఠశాల విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



పాఠశాల పనులను దగ్గరుండి చేపిస్తున్న ఉపాధ్యాయుడు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**అమరచింత అక్టోబర్ 09 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి గారి విష్ణు తండ్రి దశరథం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి గారి విష్ణు కుటుంబాన్ని మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ దశరథ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్, ఐఎన్టి యుసి మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



విష్ణు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## విశ్వనాథం వెంకటరమణను సన్మానించిన ఎంపీ

**కొత్తకోట అక్టోబర్ 09 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ కోశాధికారిగా ఇటీవల ఎన్నికైన విశ్వనాథం వెంకటరమణను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ శాలువతో ఘనంగా సన్మానించారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రుల సందర్భంగా పూజ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హాజర య్యారు. ముందుగా ఆమెకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శాలువతో ఎంపీ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక, ఆర్యవైశ్య మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటరమణను సన్మానిస్తున్న ఎంపీ అరుణ

## భూతగాధల విషయంలో దాడి
## కేసు నమోదు చేసిన పోలీసులు

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన సతీష్‌కుమార్ రాజనాల బాలరాజు ఆంజనేయులు ఇరు వర్గాల మధ్యన భూమి విషయంలో తగాదాలు ఉన్నాయని ఈ నెల 8 మంగళవారం రోజు రాత్రి పదిన్నర గంటల సమయంలో పొలం విషయంలో తగాదాలు పెట్టుకొని సతీష్ పై బాలరాజు, ఆంజనేయులు ఇరువురు దాడి చేసి కర్రలతో కొట్టారని సతీష్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారని భార్య స్వరూపారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

# అక్రమంగా జూరాల ఎడమకాలువలో మట్టి తవ్వకాలు..

**ఆత్మకూర్ అక్టోబర్ 9, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణ సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రధాన ఎడమకాలువ, నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల స్థానిక ప్రజలు విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమకాలువ నుండి అక్రమంగా మండల పరిధిలోని బాలకృష్ణ పూర్ గ్రామ సమీపంలో గల నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి అక్రమ వెంచర్లకు యథేచ్ఛగా మట్టిని కాం ట్రాక్టర్ల తరలిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున రోజుకు వందలాది ట్రిప్పులతో ఆత్మకూరులోని పోలీస్ స్టేషన్ ముందు నుండి మట్టి తరలిస్తున్నప్పటికీ కనీసం పోలీసులు అనుమతి పత్రాలు కూడా అడగకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నటువంటి వెంచర్లకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధానమైన ఎడమకాలువ నుండి మట్టిని తరలిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎడమకాలువకు గండ్లు పడి రైతులు ఇక్కట్లు ఎదుర్కొ వాల్సి వస్తుందంటూ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన ఎడమ కాలువ నుండి మట్టిని తరలించాలంటే స్థానిక ఎంఆర్‌ఓతో అనుమతి రసీదులు తీసుకుని ప్రభుత్వానికి చెల్లించి మట్టిని తరలించాల్సి ఉన్నప్పటికీ అక్రమంగా వెలసినటువంటి వెంచర్ల ఓనర్లు మాత్రం యథేచ్ఛగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఇదే విషయంపై స్థానిక ఎమ్మార్వో చాంద్ పాషాను ప్రబాతవార్త వివరణ కోరగా ఏలాంటి అనుమతులు లేవని వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే యథేచ్ఛగా మట్టిని తర లిస్తున్నప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల పలువురు స్థానిక రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు విమర్శలచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వెంచర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిని గుర్తించి తక్షణమే కేసులు నమోదు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అనుమతి లేదంటున్న స్థానిక ఎమ్మార్వో.. చోద్యం చూస్తున్న పోలీసులు**



జూరాల ప్రధాన ఎడమ కాలువ నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు



బాలకృష్ణ పూర్ గ్రామ సమీపంలోని వెంచర్లలో మట్టిని కుప్పలుగా పోసిన దృశ్యం

# ఫార్మసిటి పేరుతో రైతులకు అన్యాయం చేస్తే సహించం..

**అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి**
**అక్రమంగా అరెస్ట్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం**
**కొత్తకోట పోలీస్ స్టేషన్ కు తరలింపు**

కొత్తకోట అక్టోబర్ 09 ప్రభాతవార్త : ఫార్మసిటి పేరుతో రైతులను మోసం చేయాలనీ చుస్తే సహించేది లేదని అవసరమైతే మరో ఉద్యమం చేపడుతమని మహబూబ్‌నగ్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కిరణ్ కుమార్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం కొడంగల్ లో రైతులకు మద్దతుగా ఫార్మా ఫార్మసిటీ నిర్మాణాలకు వ్యతిరేకంగా చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకొని అక్కడ వారిని అరెస్ట్ చేసి కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం పాదయాత్ర చేస్తామని మేము ముందే పోలీసులకు చెప్పామని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పాదయాత్ర చేసుకోమని వాళ్లు పర్మిషన్ ఇచ్చినట్టే ఇచ్చి మళ్ళీ మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. కొడంగల్ లో పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు రైతులు తరలి రావడం చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడ్డాడని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఒకటే నేను ప్రశ్నిస్తున్న మీ సొంత నియోజకవర్గంలో పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలో ఎలా ఉందో అర్థం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌లో ఫార్మాసిటీ కోసం మహేశ్వరంలో 14 వేల ఎకరాలు సిద్ధంగా ఉందని హైదరాబాద్ ను వదిలేసి కొడంగల్ లో పచ్చని పంటలు పండే 3 వేల ఎకరాలకు ఫార్మాసిటీ కోసం ఎందుకు ఎంపిక చేశారని ప్రశ్నించారు. మహేశ్వరంలో ఉన్న వేల ఎకరాలలో రియల్ ఎస్టేట్ కోసం ప్లాన్ చేశారని ఎద్దేవా చేశారు. ఫార్మా కంపెనీలు కాకుండా కొడంగల్ కు మంచి కంపెనీలు తీసుకురావాలి రైతుల పొట్ట కొట్టద్దని అన్నారు. యువతకు ఉపాధినిచ్చే ఐటి కంపెనీలను తీసుకొస్తే దానికి మేము వ్యతిరేకం కాదని, వెంటనే ఫార్మా కంపెనీల భూముల విషయంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చివరి వరకు కొడంగల్ రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతుగా పాదయాత్ర చేస్తుంటే ప్రభుత్వం ఓర్చు కోవడం లేదని విమర్శించారు. తన సొంత నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలు కాకుండా ఏ కంపెనీలు నెలకొల్పిన మాకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. భూములను తీసుకునేటప్పుడు ఆ గ్రామాల ప్రజలను కూర్చోబెట్టి ఒప్పించి భూములు తీసుకోవాలని వారికి ఇష్టం లేనిదే వారి భూములు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. యువతకు ఉపయోగపడే కంపెనీలను తీసుకురావాలని సూచించారు. ఇందిరామరాజ్యంలో పేదల ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చుతుందని మండిపడ్డారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు కొత్తకోట మండల బిఆర్‌ఎస్ నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, ఖాజామైనొద్దిన్, శ్రీనుజీ, పండ్ల రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే



కొత్తకోట పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

# ప్రజలకు అందుబాటులో ఉండండి

**పంచాయతీ సెక్రటరీలకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశం**

**భూత్పూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** పండుగలను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ సెక్రటరీలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఎంపీటీసీలు, సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే నని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మండలంలోని 16గ్రామ పంచాయతీలు, 10ఎంపీటీసీలు తమ తమ గ్రామాల పరిధిలో కనీస అవసరాలను తీర్చేందుకు మండల పరిషత్ సమావేశంలో చర్చించి పరిష్కరించేవారని, ప్రస్తుతం గ్రామాల్లో తలెత్తే సమస్యల్ని ఎంపీటీసీలు ఎప్పటి కప్పుడు ఎంపిడీఓ, స్పెషలాఫీసర్ల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, స్పెషలాఫీసర్ వేణుగోపాల్, ఎంపీడీఓ ప్రభాకర్‌తో పాటు ఎంపీఓ శ్రీదేవి ఆయా శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



భూత్పూర్ ఎంపిపి కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీల ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

**భూత్పూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడో రోజు బుధవారం దుర్గాదేవి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భూత్పూర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ సాక్షి గణపతి ఆలయంలో కొలువుధీరిన దుర్గామాతను శ్రీసరస్వతీదేవిగా అలంకరించి కన్నుల పండువ గా తీర్చిదిద్దారు. జ్ఞాన సరస్వతీ ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవి మాతగా కొలిచారు. గడచిన వారం రోజుల నుంచి ఈ ఆలయంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భూత్పూర్, సిద్దాయపల్లి, పాల్కొండ, భూత్పూర్, అమిస్తాపూర్ ప్రాంతాల నుంచి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఇదే విధంగా భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ అంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాతను గడచిన వారం రోజులుగా నిత్యం విభిన్న రూపాలలో కొలుస్తున్నారు. మంగళవారం భూత్పూర్ మండల పరిధిలోని పది గ్రామాల భక్తులు, భజన మండలి సభ్యులు అఖండ భజన నిర్వహించారు. ఏడో రోజు బుధవారం అమ్మవారిని సరస్వతీదేవి మాతగా కొలిచారు.



# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, అక్టోబరు 09 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించారు. మండలంలోని రాయిచేడు శివారులో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువుగా ఉండడంతో పైలెట్ ప్రాజెక్టు కింద రేపు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీ గురుకులాలను ఒకచోట నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఆర్‌అండ్‌బి డీఈ జలంధర్, అచ్చంపేట ఆర్డీఓ మాధవి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గంగాపురం రాజేందర్, మాజీ ఎంపిపి తిప్పర్తి అరుణా నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ రజిత మల్లేష్, వైస్ ఛైర్మన్ వెంకటయ్య, అచ్చంపేట పాల శీతలీకరణ ఛైర్మన్ నరసయ్య యాదవ్, అచ్చంపేట మాజీ ఎంపిపి రామనాథం, అచ్చంపేట ఏఎస్ జిలాని, రాయిచేడు గ్రామస్తులు పాల్గొన్నారు.



రాయిచేడు శివారులో పైలెట్ ప్రాజెక్టు శంకుస్థాపనలకు స్థల పరిశీలన

## తహసీల్దార్‌కు సన్మానం..

**దేవరకద్ర, అక్టోబరు 09 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండల తహసిల్దార్ ఎల్లయ్యను బుధవారం లాల్ కోట కెంగూర్ అంజన్న యాదవ్ ఘనంగా సన్మానించారు. దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయం నుండి ఎల్లయ్య ఇటీవల బదిలీపై చిన్నచింతకుంటకు వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్యను అంజన్న యాదవ్ సన్మానించారు.



# మైనారిటీల ఆస్తులను పరిరక్షించాలి:ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి

**ఆత్మకూరు అక్టోబర్ 09 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీల ఆస్తులను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జబ్బార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని జరిగిన ఆవాజ్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీల ఆస్తులను పరిరక్షించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని మైనార్టీల ఆస్తులు యదేచ్ఛగా ఆక్రమాలకు గురవుతున్నప్పటికీ నివారణ చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు కావడం లేదని కనీసం నాలుగు శాతం రిజర్వేషన్ కూడా అమలు కాకుండ కోర్టుల పరిధిలో ఉన్న నేపథ్యంలో ముస్లింలు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలకు ఎలాంటీ షరతులు లేకుండా వ్యాపారాలు కొనసాగించేందుకు రెండు లక్షల రుణాలను బ్యాంకర్లు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని పాత స్మశాన వాటికను రక్షించడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని తద్వారా స్థానిక ప్రజాప్రతినిధులు పాత స్మశాన వాటికలో రోడ్డు నిర్మించేందుకు చేపడుతున్న చర్యలను తక్షణమే నిర్మింపజేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఆవాజ్ సంఘం ఆత్మకూర్ కార్యదర్శి గయాద్దీన్ అధ్యక్షత వహించగా ఫయాజ్ ముజాహిద్దీన్ తదితరులు తో పాటుగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు పాల్గొన్నారు. అనంతరం మైనార్టీల ఆస్తులు రక్షించాలంటూ మఖ్తల్ శాసనభ్యులు వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి జబ్బార్



మైనారిటీల ఆస్తులు రక్షించాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

## చదువుల తల్లి శ్రీ జ్ఞానసరస్వతి మాతకు ప్రత్యేక పూజలు



సరస్వతి ఆశీర్వాదం తీసుకుంటున్న విద్యార్థులు నాయకులు

**కొత్తకోట అక్టోబర్ 09 ప్రభాతవార్త :** దేవి నవరాత్రులలో భాగంగా 7వ రోజు శ్రీ సరస్వతి మాత అవతారంలో భాగంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న శ్రీ సరస్వతి మాతకు గ్రామ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాజా మాజీ గాదం రాణీ పరమేష్, మాజీ వార్డు సభ్యులు పరశురాం, గ్రామం అధ్యక్షులు నరకులు యాదగిరి, గౌని రామిరెడ్డి, అంగన్వాడి టీచర్లు సువర్ణ, తిరుమలేశ్వరి, దీపిక సైదులు, వాకిటి శ్రీను, నరేష్, వెంకటన్న ,గ్రామస్తులు, విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా లయన్ అశ్విని చంద్రశేఖర్

**దేవరకద్ర, అక్టోబరు 09 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మహబూబ్‌నగర్‌కు చెందిన ఆ యూనియన్ సీనియర్ నేత అశ్విని చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులుగా పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పులగం దామోదర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా పిఆర్‌టియు టిఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు జి. మదన్‌మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్‌రెడ్డిల ప్రాతిపదిక మేరకు రాష్ట్రంలో ప్రాధాన్యత కలిగిన రాష్ట్రఅసోసియేట్ అధ్యక్ష పదవికిఅశ్విని చంద్రశేఖర్ తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న అశ్విని చంద్రశేఖర్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా17 అక్టోబర్ 2002 నియామకమైన నాటి నుంచి నేటివరకు22 ఏళ్లుగా ఒకవైపు విద్యాభివృద్ధికి అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ మరోవైపు ఉపాధ్యాయ సమస్యలసాధనయే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న పిఆర్‌టి యు టిఎస్ లో ప్రాథమిక, క్రియాశీలక సభ్యులుగా మండల ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా సమర్థవంతంగా పని చేస్తూ ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలకు, పిఆర్‌టియు టిఎస్ పటిష్టతకు తనదైన శైలిలో కృషిచేస్తున్న అశ్విని చంద్రశేఖర్ సేవలను గుర్తించి అధిష్టానం మరోసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా అవకాశం కల్పించడం అభినందనీయం.

**బాధ్యత యుతంగా పనిచేస్తా : అశ్విని చంద్రశేఖర్**



విద్యా, ఉపాధ్యాయ సమస్యల సాధనకై బాధ్యతయుతంగా పని చేస్తానని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన అశ్విని చంద్రశేఖర్ అన్నారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికి అందుబాటులోఉంటూ యూనియన్ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నికకు సంపూర్ణ సహాయ సహకారం అందించిన రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జి. మధన్‌మోహన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం అంజయ్య, రఘువరన్‌రెడ్డిలతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమామహేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



ఆలయ కమిటీ డైరెక్టర్ జనార్ధన్‌కు సన్మానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

**లింగాల, అక్టోబరు 09 ప్రభాతవార్త:** ఉమామహేశ్వర ఆలయ కమిటి నూతనంగా ఏర్పడి అందులో లింగాల మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ జనార్ధన్ ఆలయ కమిటి డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ పార్టీలో ఉంటూపార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారికిమంచి గుర్తింపుతో పాటు పదవులువస్తాయని అన్నారు. లింగాల మండలానికి ఉమామహేశ్వర డైరెక్టర్ అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే డా. వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ ముక్తార్, తాలూకా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, రాజేష్, హరితేజగౌడ్, చెంచేటి శివ, శివగౌడ్, సుభాన్, చిన్న నరసింహ, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బావిలో పడ్డ మహిళ మృతి



బావి నుండి శవాన్ని తీస్తున్న పోలీస్ అధికారులు



మృతి చెందిన శాంతమ్మ

**వనపర్తి రూరల్ అక్టోబర్ 09 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిన్నగుంటపల్లి గ్రామం సమీపంలో ఒక బావిలో మృతదేహం లభ్యమయింది. వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వివరాల ప్రకారంలగా చిన్నగుంట పల్లి గ్రామం శివారులోని ధర్మతాండకు చెందిన శాంతమ్మ 40 సంవత్సరాలు, మంగళవారం నాడు వనపర్తికి వెళ్ళింది, తిరిగి సాయంత్రం ఆరున్నర సమయంలో తన కూతురు, ఫోన్ చేయగా చిట్యాల వేముకుంట దగ్గర వస్తున్న అని సమాచారం ఇచ్చింది. 7:15 నిమిషాల వరకు ఫోన్ చేయగా తన తల్లి నాతో మాట్లాడింది అని కూతురు చెప్పడం జరిగింది, ఆ తర్వాత కాల్‌చేయగా ఫోన్ అందుబాటులోకి రాలేదు, బుధవారం ఉదయం తెల్లవారుజామున, చిన్నగుంట పల్లి గ్రామానికి చెందిన కిష్టయ్య, రోజువారీగా తన పొలానికి వెళ్లగా తన బోరు మోటార్ కు సంబంధించిన స్టార్ట్ డబ్బా దొంగతనం జరిగిందని గమనించడంతో, ఆ చుట్టపక్కల ప్రాంతంలో వెతకగా తన బావి గడ్డపై గుర్తుతెలియని వ్యక్తుల చెప్పులు, ఒక స్కార్ఫ్ కనపడడంతో తన ఊరి గ్రామ సర్పంచ్ రామకృష్ణకి ఫోన్ చేసి సమాచారం అందించారు. గ్రామ సర్పంచ్ వనపర్తి పోలీసులకు సమాచారం అందించడంతో, హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని , అక్కడ ఉన్న ప్రాంతాన్ని క్షుణ్ణంగా డాగ్ స్క్వాడ్ తనిఖీ చేపట్టారు. మహిళ బావిలో పడి ఉంటుంది, గమనించిన పోలీసులు బావిలో వెతకగా శవం లభ్యమయ్యింది. మృతి చెందిన శాంతమ్మ కొడుకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చంపేశారు. అనుమానం వ్యక్తం చేయడంతో కేసు నమోదు చేసుకొని, అక్కడ లభ్యమైన ఆధారాల ప్రకారంగా విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ ఉన్నత అధికారులు అతనికి భరోసానిచ్చారు. ఈ సంఘటన స్థలానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సీఐ నాగభూషణం, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, గోపాల్‌పేట ఎస్సై హరిప్రసాద్, ఫోరెన్సిక్ అధికారులు , డాగ్ స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం



మల్లు నరసింహారెడ్డిని సన్మానిస్తున్న స్నేహితులు

**దేవరకద్ర, అక్టోబరు 09 ప్రభాతవార్త :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటకద్ర మల్లు నర్సింహారెడ్డిని బుధవారం 1985,86 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. నరసింహారెడ్డిని ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమించబడ్డ మల్లు నరసిం హారెడ్డిని ఆయన స్నేహితులు పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వాసకృష్ణయ్య, మక్తదీర్, రామకృష్ణ, శివయ్య, కాంతారావు, బాలచందర్, రాగిరి నరసింహులు, వెంట్ రాములు, హనీఫ్, వెంకట్రామారెడ్డి, బ్రహ్మయ్య, చంద్రశేఖర్, మహమూద్ పాల్గొన్నారు.

## సమష్టిగా స్థానికంలో సత్తా చాటుదాం

### ప్రతి కార్యకర్త సభ్యత నమోదులో పాల్గొనాలి: పాలమూరు ఎంపి డికె అరుణ



**చిన్నచింతకుంట, అక్టోబరు 09 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేస్తే గెలుపు మనదేనని పాలమూరు ఎంపి డికె అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్త సభ్యత్వ నమోదును పెద్ద మొత్తంలో చేపట్టాలన్నారు. ప్రతి బూత్‌లో 200ల మంది తగ్గకుండా బిజెపి సభ్యత్వ నమోదును చేయించాలన్నారు. 100 మందిని సభ్యత్వ నమోదు చేయించిన కార్యకర్తను అభినందిస్తానన్నారు. పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిని సహించేది లేదని ఆమె హెచ్చరించారు. హర్యానాలో బిజెపి గెలుపు కార్యకర్తల విజయమని అక్కడ అన్ని ఎగ్జిట్ పోల్స్‌లో బిజెపి గెలవదని చెప్పాయని కానీ ప్రజలు నరేంద్రమోడీ సంక్షేమ పథకాలు నమ్మి బిజెపికి పట్టం కట్టారని తెలిపారు. బూటక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదని ఆమె విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో దోచుకుంటే ప్రస్తుత ప్రభుత్వము హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తూ లక్షన్నర కోట్లతో మూసిని సుందరీకరిస్తామని చెబుతూ దోచుకునేందుకు చూస్తుందని ఆమె ఆరోపించారు. అనంతరం కార్యకర్తలకు బిజెపి సభ్యత్వ నమోదును అందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, డా. రాము, మండల అధ్యక్షులు దశరథ్, డా. వెంకటేశ్వర్‌రెడ్డి, గుబ్బ శ్రీనివాస్, ఆకుల అంజన్న, రుతుకుమార్‌గౌడ్, కావలి అంజన్న, నరేష్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** బతుకమ్మ వేడుకల్లో భాగంగా బుధవారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆర్పీలు, మహిళలు, మహిళా ఉద్యోగినులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామ మహిళలు బతుకమ్మ సంబరాలు అతివైభవంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కమిషనర్ సురేందర్‌రెడ్డి, మేనేజర్ శంకర్‌నాయక్, ఆర్ఐ నర్సింహులు, స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జ్ శివప్రసాద్‌లు పాల్గొన్నారు. ఐదడుగుల బతుకమ్మలను రంగురంగుల పూలతో సర్వాంగసుందరంగా పేర్చి బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని మహిళలు, బాలికలు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి దగ్గర లోని ఊరచెర్వు కట్ట వద్ద ఉన్న మున్సిపాలిటీ పట్టణ పార్కు వద్దకు మోసుకెళ్లి నాలుగైదు గ్రూపులుగా ఏర్పడి మధ్యలో బతుకమ్మలనుంచి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఊరచెర్వు కట్ట, పట్టణ పార్కును రంగురంగుల విద్యుత్ కాంతులతో కన్నుల పండువగా అలంకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం, సంస్కృతికి బతుకమ్మ అద్దం పడుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మను రాష్ట్ర పండుగగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్ర పుష్పంగా గుర్తించిన తండేడు పువ్వును బతుకమ్మ వేడుకల్లో ఉపయోగిస్తున్నారన్నారు. ప్రతీ ఏటా ఆశ్వీయుజ శుక్ల పక్ష పాడ్యమి రోజు నుంచి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించి బతుకమ్మలను నీటి ప్రవేశం చేస్తారన్నారు. బతుకమ్మ పండుగ వల్ల గ్రామాలు, పట్టణాలలో నిండు పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. ప్రతీ ఏటా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు .పార్టీలకతీతంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తూ తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రజల్లో ఇమిడింపజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల సత్యనారాణ, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం రాములు, గడ్డం యాదయ్య, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం ప్రేమ్, మాల విఠల్‌దాస్ వెంకటేష్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ నుంచి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్ గౌడ్, జైదు శ్రీనివాసులు, గోవర్ధన్ గౌడ్, అబుబాకర్ సిద్ధిఖీ, గడ్డం ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు. మహిళలు, బాలికలు రాత్రి పొద్దుపోయే దాకా ఊరచెర్వు పట్టణ మున్సిపల్ పార్కు వద్ద బతుకమ్మ ఆడారు.

## మాతా శిశు మరణాలు తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

### ■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



జిల్లా ఉన్నత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 09 ప్రభాతవార్త:** మాతా శిశు మరణాలు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాతా శిశు మరణాలు, సంరక్షణ చర్యల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి నుండి సెప్టెంబర్ వరకు జిల్లాలో జరిగిన మాతృ మరణాలు, శిశు మరణాలు అందుకు గల కారణాలపై సమీక్ష నిర్వహించారు. జనవరి నుండి సెప్టెంబర్ వరకు 4 మాతృ మరణాలు జరుగగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 56 శిశు మరణాలు జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధిఇకారి కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. మాతృ మరణాల పై కలెక్టర్ ఒక్కో కేసు వారీగా కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న గర్భిణీల ఆరోగ్యం పై మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తప్పనిసరిగా పూర్వ ఆరోగ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకోవాలని ఆవే విషయాలు ఏ.ఎన్.సి చెకప్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా హై రిస్క్ ఉన్న గర్భిణీలకు ఈ.సి.జి సైతం చేయాలని సూచించారు. జిల్లాలో ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 56 శిశు మరణాలు జరగటం పై కేసు వారీగా కారణాలు రాత పూర్వకంగా ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్ ను ఆదేశించారు. వీపనగండ్ల ,మరికొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎక్కువ శాతం సి.సెక్షన్ ద్వారా ప్రసవాలు ఎందుకు జరుగుచున్నయని ప్రశ్నించారు. ప్రతి ప్రాథమికి ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ నియామకం జరిగినందున అదేవిధంగా లేబర్ వార్డులో ఎయిర్ కండిషనర్ తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించినందున ఇక నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ యొక్క త్రైమాసిక ఏ.ఎన్.సి నమోదు సకాలంలో ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లతో సమావేశాలు నిర్వహించి మొదటి ఏ.ఎన్.సిలు తప్పని సరిగానమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్‌గంగ్వార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, గైనకాలజిస్ట్ డా. కిరణ్మయి, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించాలి

### ■ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ

**గద్వాల అక్టోబర్ 9, ప్రభాతవార్త:** జిల్లాలో బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మినారాయణ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ పండుగను గద్వాల్ తేరుమైదాన్ లో రేపు సాయంత్రం నిర్వహించేనట్లు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. మహిళా అధికారులు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమవుతూ, బతుకమ్మను తేరుమైదాన్ వరకు ఆటపాటలతో తీసుకురావడం జరగుతుందని అన్నారు. పండుగ నిర్వహణ స్థలంలో అవసరమైన పారిశుధ్య పనులను చేపట్టి లైటింగ్, త్రాగునీరు, సౌండ్ సిస్టమే వంటి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. బతుకమ్మ నిమర్జన పాయింట్ అయిన లింగంబాయ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మలు తీర్చడం కోసం పువ్వులను సమకూర్చాలని ఉద్యానవన శాఖ అధికారులకు ఆదేశించారు. బతుకమ్మ అందంగా తయారు. చేసి అత్యుత్తమంగా ప్రదర్శించిన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఆటపాటలు, డప్పు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారికి ఆదేశించారు. బతుకమ్మ పండుగ మహిళలకు ఒక ప్రత్యేక ఉత్సవం కావడంతో అన్ని శాఖల మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆంగన్‌వాడి సిబ్బంది అందరూ ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలని ఈ వేడుకను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమమంలో అదనపు కలెక్టర్‌నర్సింగరావు,. ఆర్డిఓ రామచందర్, జడ్పిసిఈఓ కాంతమ్మ, ఎవో వీరభద్రప్ప, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, తహసిల్దార్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, మున్సిపల్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ద్వారా క్రమశిక్షణ

**మహబూబ్‌నగర్, అక్టోబరు 09 ప్రభాతవార్త:** జాతీయ సేవా పథకం ద్వారా క్రమ శిక్షణ, సత్ప్రవర్తన అలవడ తాయని రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి అన్నారు. పాల మూరు యూనివర్సిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్స్ ప్రీ ఆర్‌డి సెలక్షన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రత్యేక ఆహ్వానితుడు రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ వాలంటీర్స్‌కు పలు సూచనలు చేస్తూ, హైటు, రన్నింగ్ రేస్, పరేడ్, ఇంటర్వ్యూలో ప్రతిభ కనబర్చిన ఒక అబ్బాయి, ఒక అమ్మాయిని ఎన్నుకుంటారని (1+) ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థులు వచ్చే నెల 12 నుండి 21 వరకు జల్గాం, మహారాష్ట్రలో జరిగే ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొని, అక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కేంద్ర కమిటి ఎన్నిక చేసి, గణతంత్ర దినోత్సవ వేడుకలలో జరిగే పరేడ్‌లలో ప్రదర్శనకు అవకాశం ఇస్తారన్నారు. ఈ వేడుకలలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి మొదలగు ప్రముఖులను కలిసే అద్భుతమైన అవకాశం ఉంటుందని, విద్యార్థులకు జీవితంలో ఒక జ్ఞాపకంగా మిగులుతుందని అన్నారు. కార్యక్రమంలో నరసింహగౌడ్, స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీస్, సంజయ్‌కుమార్, స్టాఫ్ ఆర్‌డి, ప్రోగ్రాం అధికారులు డా. రవికుమార్, డా. అర్జున్‌కుమార్, జ్ఞానేశ్వర్, సుభాషిణి, నాగరాజు, ఇమ్మానియేలు, రామకృష్ణ, పిడి డాకస్టర్ శ్రీనివాస్, డా. వెంకటేష్, వందమంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాళరాత్రి అలంకరణలో అమ్మవారు

**ఉట్కూర్, అక్టోబరు 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని వెలసిన అంబాత్రయ క్షేత్రంలో 74 రకాల దివ్య హారతులు తిరుమల, శ్రీశైలం, విజయవాడ పుణ్య క్షేత్రాల కంటే ఈ క్షేత్రంలో ఇచ్చే హారతులు చాలా భిన్నమైనవని అంబాత్రాయ క్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ అన్నారు. ఏడవ రోజైన బుధవారం అమ్మవారు కాళరాత్రి అలంకరణలో దర్శనమిచ్చారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భవానిమాతలు మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభంగా నిర్వహించారు.

## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు



**జడ్చర్ల, అక్టోబరు 08 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. జడ్చర్ల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో 7 రోజు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు

## అలంపూర్‌లో జోరుగా అక్రమ ఇసుక దందా



పోలీస్‌లు పట్టుకున్న అక్రమ ఇసుక టిప్పర్లు

**గద్వాల అక్టోబర్ 9 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్, రాజోలి, తుమ్మిళ్ళు, పెద్దదన్వాడ చిన్నధన్వాడల నుండి గత 10 సంవత్సరాల నుండి జోరుగా అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. ఈ అక్రమ ఇసుక దందా అధికారంలో ఎ పార్టీ ఉంటే అ పార్టీ ఎమ్మెల్యేలు, వాళ్ళ కుటుంబ సభ్యులు, వాళ్ళ ముఖ్య అనుచరులు ఈ దందా నిర్వహిస్తున్న కోట్ల రూపాయలు సంపాదించారు. అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నియోజకరవ్గం ఎస్సి రిజర్వ్ అయినప్పటి నుండి ఎస్సి ఎమ్మెల్యేలను ముందర పెట్టి అన్ని కులాలు, వర్గాల నాయకులు ఈ అక్రమ ఇసుక దందాను ప్రధాన అదాయా వనరుగా చేసుకొని దిరికిన కాడికి దోచుకొంటున్నారు. కోట్ల రూపాయలు వెనుక వేసుకున్నారు అని పలుపురు నాయకులు ఆరోపస్తున్నారు. హైదరాబాద్ కాంట్రాక్టర్ పేరిట లైసెన్స్ తీసుకొని అర్ధరాత్రి పూట అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మండల కేంద్రమైన రాజోలిలో ప్రత్యేక అధికారులు మంగళవారం అక్రమ ఇసుక టిప్పర్లను పట్టుకున్నారు. పట్టుకున్న ఒక టిప్పర్ ను తప్పించడానికి ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకుడు పోలీస్ అధికారులతో సంప్రదింపులుజరుపుతున్నట్లు సమాచారం. మంగళవారం రాత్రి రెండు టిప్పర్లు పట్టుకున్నారు. కొందరు అధికార పార్టీ నాయకుల అండదండతో అక్రమ ఇసుకా సురులు ఆ టిప్పర్ను తప్పించే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాజోలి మండల కేంద్రంలో పట్టుకున్నటువంటి అక్రమ ఇసుక వాహనాలను ఎలా వదిలేస్తారు అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ లు, రెవిన్యూ, మైనింగ్ అధికారులు అధికార పార్టీ నాయకుల మాట విని అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తారా, లేకపోతే అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికడతారా అని ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. పోలీస్‌లు పట్టుకొని 24 గంటలె గడుపక ముందే వాళ్ళు పట్టుకున్న టిప్పర్లను వాళ్ళే వదిలి పెడితే, పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం కోల్పోయే అవకాశం ఉందని మేదావులు చర్చించుకుంటున్నారు.

## తాగునీటికి ఇబ్బందులు రానియ్యం

### ◆ మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 09 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య రానీయకుండా చూస్తామని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని 3వ వార్డులో, ఎస్టీ తండాలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఛైర్మన్ దృష్టికి రాగానే నూతన బోరును వేయించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కౌన్సిలర్ రామాంజనేయులు, చంద్ర్యనాయక్, మురళీగౌడ్, వెంకటేష్‌గౌడ్ తండా వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సన్మానం

**మక్తల్ టౌన్, అక్టోబరు 09 ప్రభాతవార్త:** జార్ఖండ్‌లో జరిగిన 34వ జాతీయ ఖోఖో ఆటల పోటీల్లో రాష్ట్ర స్థాయిలో తెలంగాణ తరపున ఖోఖో పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించిన రాఘవేంద్రను బిఆర్ఎస్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. మన ప్రాంతానికి చెందిన విద్యార్థి ఇంత పెద్ద ఘనత సాధించడం అనూహ్యమని అన్నారు. కార్యక్రమంలో బికెఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, ఓబ్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, శివశంకర్, అజిత్‌కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, అశోక్, వెంకటప్ప, గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన జోగులాంబ గద్వాల జిల్లా వాసి రీతిక్ అభిమన్యురెడ్డి

**గద్వాల అక్టోబర్ 9, ప్రభాతవార్త:** సెప్టెంబర్‌లో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో గద్వాల నియోజకవర్గం, ధరూర్ మండలం, మీర్జాపురం గ్రామానికి చెందిన జి. రితిక్ అభిమాన్యు రెడ్డి పాల్గొని మూడు మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విషయం తెలిసిందే, అక్టోబరు 6న జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. మైసూర్ లో జరిగే ఈ పోటీలలో తెలంగాణ తరపున 9 నుంచి 11 వయసువిభాగాలలో పాల్గొనున్నాడు పలువురు ప్రశంశీస్తునన్నారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసిన పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణులు

**పెబ్బేరు అక్టోబర్ 09 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై సంబంధిత మంత్రులతో సమీక్షించిన అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పెబ్బేరు మండలం పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో చర్చించిన వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజననాయకులు రంజిత్‌కుమార్, జిల్లా మైనార్టీ నాయకులుషకీల్, డైరెక్టర్ మోతె రాములు, ఉపాధ్యాయులు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

**పెబ్బేరు అక్టోబర్ 09 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలో రామాపురం గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆడెం వర్ష పెబ్బేరు మాడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ వరకు విధ్యనభ్యసించి, ఇంటర్మీడియట్‌లో 968 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించింది. ఆమె డాక్టర్ అవ్వాలనే కోరిక తండ్రితో చెప్పడంతో, ఆమె తండ్రి జేసిబి కొండల్ యాదవ్ కుతురులో ఉన్న ప్రతిభకు ఆమె కోరిక మేరకు లాంగ్ టర్మ్ కోచింగ్ ఇప్పించాడు. నీట్ లో 495 మార్కులు సాధించి ఎంబిబిఎస్ లో హైదరాబాద్‌లో టిఆర్‌ఆర్ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. తమ గ్రామం నుండి ఎంబిబిఎస్ లో సీటు సాధించిన వర్షకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి డాక్టర్‌గా సేవలు అందించాలని, ఆమెకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సహదేవుడు, ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, మిద్దె బాలరాజ్, ఆంజనేయులు నాయుడు, మన్యం, భగవంతు, ఆడం రాములు, సురేష్ నాయుడు, పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పెబ్బేరు అక్టోబర్ 09 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం శాఖాపూర్ వై గ్రామంలో ఎనిమిదవ రోజు బతుకమ్మ పండుగ సందర్భంగా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మన ఆడబిడ్డలందరూ వెన్న ముద్దల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు కొత్త బట్టలు వేసుకొని రంగురంగుల పువ్వులు తెచ్చి సంతోషంగా చిన్నారులు మహిళలు బతుకమ్మ సంబరాలు చేశారు. గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ నుండి 11 మంది ఎంపిక

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు09 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిన్న విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన వారిలో 11 మంది విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారని స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు. వీరిలో నలుగురు ఎస్జీటిలుగా, అయిదుగురు స్కూల్ అసిస్టెంట్‌లుగా, ఒకరు లాంగ్వేజ్ పండిట్‌గా, ఒకరు పిఇటిగా ఎంపిక కావడంజరిగింది. ఎంపికైన వారికి కె.సుదర్శన్, డిడి (ఎస్‌సిడిడి) డైరెక్టరు కాడం శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

## బాలమణికి దసరా పురస్కారం

**జడ్చర్ల, అక్టోబరు 09 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణం ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి గోపాల్‌గౌడ్‌కు అవని వారధి చారిటబుల్ ట్రస్టు వారు విజయదశమి దసరా పురస్కారం అందజేశారు. ప్రతిభామూర్తులకు సేవా భావంతో సమాజాభివృద్ధికి తోడ్పడినవారికి దసరా పురస్కారం హైదరాబాద్‌లు త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలోని యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్ నర్సింగ్‌గౌడ్ చేతుల మీదికి దసరా పురస్కారం బాలమణి గోపాల్‌గౌడ్ అందుకున్నారు. సమాజము తన వంతుగా సేవాకార్యక్రమాలు కరోనా సమయంలో మాస్కులు, నిత్యావసరాలు, అన్నదాన కార్యక్రమం, ఉచిత కుట్టు శిక్షణ శిబిరము, వృద్ధులకు, మహిళలకు స్వయం ఉపాధి సాయం కల్పించడం లాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్థల అభినందనలు తెలుపుతూ సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ అభినందనలు తెలిపారు.

## చదువుల తల్లి సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులు

**పెబ్బేరు అక్టోబర్ 09 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణంలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు 7వ రోజు బుధవారం శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కిట్టుస్వామి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను నవ దుర్గలుగా అలంకరించి వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. చిన్నారులు సరస్వతి పూజలో పాల్గొని అమ్మవారిని నోట్ బుక్కులో పెన్నులు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం

**వీపనగండ్ల అక్టోబర్ 09 ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయులుగా సెలక్ట్ అయిన వారికి ఉపాధ్యాయ నియామక పత్రాలను సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో అందజేశారు. వీపనగండ్లకు చెందిన స్కూలు అసిస్టెంట్ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన గుజ్జుల రాధకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు జైనింగ్ ఆర్డర్ సర్టిఫికెట్లు ఉపాధ్యాయ అభ్యర్థులకు నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగిన ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి సమక్షంలో జైనింగ్ ఆర్డర్ సర్టిఫికెట్లను వీపనగండ్లకు చెందిన గుజ్జుల రాధా కు ఇచ్చనట్లు ఆమె తెలిపారు. ఆమెతోపాటు మండలంలో మిగతా నలుగురికి కూడా ఉపాధ్యాయ నియామక పత్రాలను అందజేసినట్ల విద్యాధికారులు తెలిపారు.దీనితో ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ ట్రైనింగ్ పొంది ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నా ఉపాధ్యాయులకు ఇదో సంతోషకరమైన వార్త అని వారి తల్లిదండ్రులు ,గ్రామస్తులు సంతోషమైనటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నూతన ఉపాధ్యాయులుగా సెలక్షన్ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నారు.

**నారాయణపేట టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన దామరగిద్ద మండలం సజనాపూర్ గ్రామానికి చెందిన చెన్నప్ప బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. నిరుపేద కుటుంబం నుండి కష్టపడి చదివి ఉపాధ్యాయ పదవి సాధించిన చెన్నప్పను మండల, గ్రామ అభినందించారు. నియామక పత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎస్పీ దంపతులు

**నారాయణపేట టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మడి కాలనీలో, ఎస్ఎస్‌కె సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం దగ్గర మంగళవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో శాంతియుతంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కె సమాజ్ సభ్యులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**నారాయణపేట టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిధిలో గల ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3)ఫొటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు)గల షార్ట్ ఫిలిమ్స్‌తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వతేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్ 10,8 సైజ్ ఫొటోలను పోలీస్ పిఆర్‌ఓకు అదజేయాలన్నారు ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను సైబర్ నేరాలు ఈవిటీజింగ్,ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడుఫొటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి ఉంటుంది. ఈనెల 20 తేదీలోగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని విఆర్ఓ సెక్షన్‌లో ఇవ్వాల్సి ఉంటుందని మరిన్ని వివరాల కోసం 9703908101,8712670380ను సంప్రదించాలన్నారు.

## 2028 వరకు ఉచిత బియ్యం

◆ కేంద్ర కేబినెట్ నిర్ణయం పట్ల హర్షం ◆ బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య

**నారాయణపేట టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త :** మరో నాలుగు ఏళ్ల పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వాన కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమనీ ఈ నిర్ణయం పట్ల నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ కరోనా కాలం నుంచి పేదలకు గరీబ్ కళ్యాణ యోజన కింద ఉచితంగా ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తూ పేదల పెన్నిధిగా వెలుగొందుతున్నారని కొనియాడారు. మళ్లీ మరో నాలుగు ఏళ్ల 2028 వరకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. ఇలాంటి ప్రధానికి ప్రజలతా అండగా నిలవాలని కోరారు.

## పట్టాలిచ్చిన వారికి పొజిషన్ చూపించాలి: సిపిఎం

**ఆత్మకూర్ అక్టోబర్ 9, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలో గడచిన 16 సంవత్సరాల క్రితం ఇండ్ల పట్ల నిమిత్తం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి నేటి వరకు పొజిషన్ చూపించలేదని సిపిఎం పార్టీ అధ్వర్యంలో బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో 281 సర్వే నెంబర్ నుంచి 288 సర్వేనెంబర్ వరకు 1600 మందికి ఇండ్ల స్థలాల కోసం పట్టాలు పంపిణీ చేసినప్పటికీ నేటి వరకు పొజిషన్ చూపించకపోవడం మూలంగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టలేకపోతున్నారని తద్వారా లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గడచిన పది సంవత్సరాలుగా స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రస్తుత శాసనసభ్యులు వాకిటి మీరైన చొరవ చూపించి లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయడం కాకుండా ఇంటీరియర్ నిర్మణాలు కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజు బుచ్చన్న తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను పరిశీలించిన ఇంజనీర్ల బృందం

మొదటిపేజీ తరువాయి భాగం..

కళాశాల కింది అంతస్తులో సేవలందించే అంశం చర్చకు వచ్చింది.కళాశాల భవనంలోని కింది అంతస్తులోని గదులను చీఫ్‌ఇంజనీర్ పరిశీలించారు.అయితే కళాశాల ప్రిన్సిపల్ కళాశాలకు రోడ్డు, ప్రహరీ, మార్చురీ నిర్మాణం గురించి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన త్వరలోనే అన్నిఒక్కొక్కటిగా నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లికార్జున్, టిజి ఎంఐడిసి డీఈఈ కృష్ణమూర్తి, ఏఈ సాయి మురారి పాల్గొన్నారు.

## ఆసరా గద్వాల జిల్లా కమిటీ నియామకం

**గద్వాల అక్టోబర్ 9 ప్రభాతవార్త:** వినియోగ దారుల హక్కుల పై అవగాహన కోసం రాష్ట్ర స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆసరా (రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది సుల్తాన్ అలీ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసరా ఫౌండర్ న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పించడం జరిగింది. వినియోగదారుల హక్కుల కోసం భంగం వాటిలినప్పుడు వినియోగదారులు తమకు జరిగిన అన్యాయాన్ని ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయాల పై ఆయన చర్చించడం జరిగింది. వినియోగదారుల కోరకు కేసులను ఫైల్ చేసి వారికి న్యాయం అందించడమే ప్రధాన ఉద్దేశంగా ప్రస్తుతం 10 రాష్ట్రలు 1000 సభ్యులతో సేవలందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా గద్వాల జిల్లాలో కూడా కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది అని, గద్వాల జిల్లా అధ్యక్షుడిగా రంగు భరత్, ఉపాధ్యక్షుడిగా కె. జగదీష్, కార్యదర్శిగా రవి, ఉప కార్యదర్శిగా మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఈశ్వర్ నీ నియమించి వీరందరికి నియామక పత్రాలను ఆశ్ర నేషనల్ లీగల్ కమిటీ మెంబర్ అద్వకేట్ కె.శివకుమార్, ఆశ్రా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మోకరీ వెంకటేష్‌గుప్తా సమక్షంలో ఆశ్రాఫౌండర్ సుప్రీం కోర్ట్ న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ అందచే యడం జరిగింది. గద్వాల్ జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించిన రంగు భరత్ జిల్లా లో వినియోగదారుల హక్కులపై అవగాహన తరగతులు నిర్వహిస్తారని వినియోగదారులకు ఎలాంటి తెలిపారు. నూతన సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ గుప్తా ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది.

## బహుజనుల రాజకీయ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరామ్

**మక్తల్ టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త:** డా.బీఆర్ అంబేద్కర్ నిజమైన వారసుడు, బహుజన రాజకీయ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం 18వ వర్థంతి సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ దశరథ్‌కుమార్ మాట్లాడుతూ ఒక ఓటు, ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచే డబ్బుతోనే ప్రచారం చేశాడని అన్నారు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహాసభలు నడిపించాడు. రెండు పాదాలు రెండు చక్రాల (కాళ్లు, సైకిల్)తో భారతదేశమంతటా పర్యటించి సామాజిక చైతన్య ఉద్యమం నడిపించిన ఘనత కాన్షీరాందే అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు డేవిడ్ మహరాజ్, ఈశ్వర్, కర్ని బాలరాజు, డా.రామకృష్ణ, ఆర్ఎంపి మక్తల్, నర్వ మండల నాయకులు గువ్వల శివరాజ్, అరుణ్, అంజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేసి ఔన్నత్యం చాటుకున్న బికెఆర్ ఫౌండేషన్ అధినేత

**మక్తల్ టౌన్,అక్టోబరు 09 ప్రభాతవార్త :** బికెఆర్ ఫౌండేషన్, గవినోళ్ల బాలకృష్ణారెడ్డి సంగంబండ గ్రామంలో బుడగ జంగం కాలనీలో నీటి సమస్య ఉందని చెప్పగా వారికి ఇచ్చిన చెప్పిన మాటమీద నిన్న తమ సొంత నిధులతో బోరు వేయగా బుధవారం మోటారు బిగించి స్టార్ట్ చేసి వారి నీటి సమస్యను తీర్చినందుకు బుడగ జంగం కాలనీ వాసులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

-ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ

- సరస్వతి మాత అలంకరణలో వాసవీమాత



ఉత్సవాల్లో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం



ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్09 ప్రభాతవార్త:** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలుగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు దైవభక్తి దైవచింతన కలిగి ఉండాలని, దేవీ కృపకు పాత్రులు కావాలని ఆ జగన్మాత ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఆయన అకాంక్షించారు.వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 7వ రోజు బుధవారం సరస్వతి మాత అలంకరణలో వాసవీమాత భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాత:కాల పూజా, గోపూజ, విశేష పూజా, దంపతులచే అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అభిషేక పూజా మరియు సామూహిక పూజలతో విశేష పూజా



అమరవాది లక్ష్మినారాయణతో పాటు పలువురిని సన్మానిస్తున్న దృశ్యం

కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్మన్ కల్వసుజాత, ఆర్యవైశ్య మహాసభరాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ఆలయ అర్చకులు, ఆలయ ఫౌండర్ ట్రస్టీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయన్నారు.వాసవీమాత అనుగ్రహానికి ప్రతిఒక్కరు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. అకిలలోక పావనిగా వాసవీ మాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలకు హాజరైన ప్రముఖులను ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు,ఉత్సవ కమిటీ అధ్యక్షులుగంప శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి మెమెంటోలను బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మాజీ సర్పంచ్‌బృంగి ఆనంద్ కుమార్,వెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కల్వ మనోహర్, ఉత్సవ కమిటీ సభ్యులు నారాయణరాజు, దాచేపల్లి నితిన్‌కుమార్, పానుగంటినవీన్, సంబుతరుణ్, వాస మనీష్, శ్రీనివాసులు,సంబు ముత్యాలు,శేఖర్, కిరణ్‌ప్రసాద్,రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ , గార్లపాటి శ్రీనివాసులు, చిగుళ్లపల్లి శ్రీధర్, శివ్వ జగదీశ్వర్, పట్టణ, మండల ఆర్యవైశ్యులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యులకు చేయూత..

-ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత



ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాతను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి పాటు పడుతానని ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహాసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తదుపరి మొదటి సారి బుధవారం ఆమె కల్వకుర్తికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాతను నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలని బచ్చు రామకృష్ణ కోరారు.అంతకు ముందు ఆర్యవైశ్య మహాసభ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాతకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, గోవిందు శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిమిచెర్ల స్రవంతి, జిల్లా నాయకులు బాదం దర్శిసాయిరాజా, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# కోర్టు ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



కోర్టు ఆవరణలో నిర్వహించిన బతుకమ్మలో న్యాయమూర్తులు

**కల్వకుర్తి, అక్టోబర్09 ప్రభాతవార్త:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆటలాడుతూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బతుకమ్మ ఆడారు. సీనియర్ సివిల్ జడ్జీ ఎ.శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జీ జె.కావ్యలు బతుకమ్మలు ఎత్తుకొని సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆట పాటలో పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ కోర్టుమహిళా సిబ్బంది డ్రెస్ కోడ్‌తో బతుకమ్మలను నెత్తిన పెట్టుకొని కోర్టు ఆవరణలో ఆడి పండుగ వాతావరణాన్ని కల్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ఆడబిడ్డల అపురూపమైన పండుగ అని, పుడమి మెచ్చిన పూల పండుగ బతుకమ్మ, జీవ వైవిధ్యానానికి నిదర్శనం మన బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోర్టు సూపరింటెండెంట్ ఆనంద్, చంద్రశేఖర్, అనిల్‌కుమార్, జూనియర్ కోర్టు సూపరింటెండెంట్ కొత్త సత్యం, ఆనంద్, రాజేంద్రప్రసాద్, స్వామిగౌడ్, మహిళా సిబ్బంది పార్వతమ్మ, పారిజాత, మాధవి, పి.శ్రీలత, వి.శ్రీలత, అలివేలు, కే.శ్రీలత, సంధ్య, దేవి, వీరితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీను, నాగరాజు, మల్లేష్, పి.మల్లేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సరస్వతి మాత అలంకరణలో వాసవీమాత

-అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,అక్టోబర్ 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం వాసవీమాత సరస్వతి మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా వాసవీమాతను జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు హాజరు కావడంతో వారిని ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహసభ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్‌బాబు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు గావించి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. న్యాయమూర్తిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారికి ప్రత్యేకంగా వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమ అనంతరం సరస్వతి మాతను పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నందికొల్ల సేవా శోభయాత్ర భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమోహన్,సూరంపల్లి రాధాకృష్ణ, కొత్త బలరాముడు, డివి.నారాయణ, శరత్‌బాబు, మిడిదొడ్డి నీలకంఠం, బిల్లకంటి నందు,సోమిశెట్టి చంద్రశేఖర్, బాదంనరేందర్, కొండూరు కిరణ్, సంబు పాండు, రాంమోహన్, ప్రమోద్, హకీం కిశోర్,గంధం ప్రసాద్, బాదం పరమేశ్వర్, మలిపెద్ది చంద్రశేఖర్, రాఘవేందర్, సాయిశంకర్, ఆకారపు రాంమోహన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కందూరు ప్రజలకు రుణపడి ఉంటా..

◆ ఎంపి డికె అరుణ



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**అడ్డాకుల,అక్టోబరు 09 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కందూర్ గ్రామంలో బుధవారం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ పర్యటించారు. బిజెపి జెండాను ఎగురవేసి పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు డిజిటల్ సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి డికె అరుణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన కందూరు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. హర్యానా ఎన్నికలు సర్వేలన్నీ తలకిందులు అయ్యాయని తప్పుడు ప్రచారం చేసిన పార్టీలకు ఇది ఒక గుణపాఠం అని ఆమె అన్నారు. మును పెన్నడూ లేనన్ని సీట్లు బిజెపి కైవసం చేసుకున్నదని పండగ వాతావరణం తెచ్చిందని బిజెపి తెలంగాణలో అధికా రంలోకి రావాలని స్థానిక సంస్థల్లో గెలవాలని ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వాలను రెట్టింపు చేసి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ప్రతి క్రియాశీల కార్యకర్త వందమంది సభ్యులను చేర్పించాలని అన్నారు. అనంతరం దక్షిణ కాశిగా పేరుగాంచిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని నాయకులతో కలిసి సందర్శించి స్వామివారికి పూజ, అభిషేకం చేశారు. భక్తులకు వసతి గృహాలు ఏర్పాటు కొరకై ఈఓ రాజీవ్‌శర్మ, ఎంపి డికె అరుణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యురాలు పద్మజ, మండల అధ్యక్షులు బుచ్చన్న, మూసాపేట మండల అధ్యక్షులు రవిందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రవిందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,గట్టు మల్లేష్, నారాయణరెడ్డి, యువ నాయకులు రమేష్, వాల్మీకి, రవి, విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదును అందజేస్తున్న ఎంపి డికె అరుణ

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం...

మొదటిపేజీ తరువాయి భాగం..

ఇచ్చిన మాట నిలబెటుకుంటున్నామని ఇప్పటికే 50 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తింప చేశామని మిగతా వారికి రెండు లక్షల రూపాయల పైబడ్డ రైతులు అదనపు మొత్తాన్ని చెల్లించిన వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపజేసి రైతులను ఆదుకుంటుమని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్రంలోనే మఖ్తల్ నియోజకవర్గం లోని మఖ్తల్ ,అమరచింత ,ఆత్మకూరు మున్సిపాలీటీలను ఆదర్శంతమైన మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి సహకారంతో కోట్లాది నిధులను వెచ్చించనున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే మఖ్తల్ నియోజకవర్గం పూర్తి స్థాయిలో వెనుకబడిపోయిందని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తాను ముందస్తు ప్రాణాలికలు సిద్ధం చేసుకున్నట్లుగా ఎమ్మెల్యే వెల్లడించారు. ఆత్మకూరు మండలంలో కనీస సౌకర్యాలు లేకపోవడం చేతప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విషయాన్ని తాను గుర్తించాలని సమస్యలు పరిష్కారానికి త్వరలోనే రూట్ మ్యాప్ తయారుచేసుకొని విడతల వారీగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగాఉన్నామని ఆయన వివరించారు. సమావేశానికి ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్‌యాదవ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజు,కౌన్సిలర్లు రామకృష్ణ ,చిన్నయ్య ,తబస్సుం బేగం ,తదితరులతో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**బిజినపల్లి,అక్టోబరు 09 ప్రభాతవార్త:** మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి బలవంతంగా ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాన్ని ఎత్తుకెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.వెలుగొండ గ్రామానికి చెందిన తిరుపాల్ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాక బంగారం చోరీ చేసిన సంఘటనలో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**బిజినపల్లి,అక్టోబరు 09 ప్రభాతవార్త:** వడ్డేమాన్ గ్రామానికి చెందిన రామకృష్ణ బైక్ అదుపు తప్పి తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం ఉదయం పాలెం పౌల్ట్రీ ఫార్మ్ దగ్గర చోటు చేసుకుంది. రామకృష్ణ బైక్‌పై పాలెంవైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి ఎదురుగా వెళ్తున్న మార్నింగ్ వాకర్స్‌పై దూసుకెళ్లింది. ఈ ఘటనలో వాకర్స్ స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాలైన రామకృష్ణను 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## చర్లకోళ్ల శ్వేతా స్మారక క్రికెట్ టోర్నమెంట్

**జడ్చర్ల,అక్టోబరు 09 ప్రభాతవార్త:** మాచారం గ్రామంలో చర్లకోళ్ల శ్వేతా లక్ష్మారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. మాచారం మాజీ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ చిన్నదర్పల్లి రవి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే టోర్నమెంట్‌ను జడ్పీ వైస్ మాజీ చైర్మన్ యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వేతమ్మ దూరమైనందుకు బాధగా ఉందన్నారు. ఆమె ఆత్మశాంతి కొరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, నాయకులు ఇంతియాజ్ ఖాన్, నాగిరెడ్డి, శంకర్‌నాయక్,వీరేష్, కరాటేశ్రీను, గ్రామస్తులు చారి, తిరుపతయ్య, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని వారి వివరాలు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి భాగం..

కూడా రుణమాఫీ చేయాలని ఉద్దేశంలో ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎల్పీ సమావేశంలో చెప్పడం జరిగిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన రైతులు అదనపు మొత్తాలను బ్యాంకులకు చెల్లిస్తే రూ.2 లక్షల వరకూ రుణమాఫీని ప్రభుత్వం విడతల వారిగా అమలు చేయనుందని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. బ్యాంకర్లు రైతుల నుంచి అదనపు మొత్తాలను కట్టించుకున్న తర్వాత రుణమాఫీకి అర్హత పొందిన రైతుల జాబితాలను సిద్ధంచేయాలని సూచించారు. భార్యాభర్తలు వేర్వేరుగా రెండు బ్యాంకుల్లో తీసుకున్న రుణాల మొత్తం రూ. 2 లక్షల కంటే ఎక్కువైనప్పుడు కూడా రుణమాఫీ కాలేదని బ్యాంకర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, రెండు ఖాతాల్లో ఏదో ఒక ఖాతాలో అదనపు రుణమొత్తం మేరకు రుణాన్ని తిరిగి కట్టించుకోవడం ద్వారా ఆ కుటుంబం రుణమాఫీకి అర్హత పొందేలా చూడాలని అనిరుధ్‌రెడ్డి కోరారు. నియోజకవర్గంలో రుణమాఫీ జరిగిన రైతుల్లో 80 నుండి 85 శాతం మంది రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చామని బ్యాంకర్లు చెప్పగా 100శాతం రైతులకు తిరిగి పంటరుణాలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంకర్లు రైతుల పట్ల మృదువుగా వ్యవహరించాలని, వారికి రుణమాఫీ జరగని పక్షంలో మాఫీ జరగకపోవడానికి ఉన్న నిజమైన కారణాలనే వివరించి చెప్పాలని సూచించారు. కాగా రూ. 2 లక్షలలోపురుణాలు కలిగి ఉన్న వారిలో ఎంత మందికి రుణమాఫీ జరగలేదనే వివరాలు బ్యాంకర్ల వద్ద కూడా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.వ్యవసాయశాఖ ద్వారా రుణమాఫీపై చేపట్టిన 10 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగించాల్సిందేనని, రైతుల నుంచి అన్ని వివరాలను తీసుకోవాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రైతుల కు రుణాలు ఇవ్వడంలోబ్యాంకులు ఉదారంగావ్యవహరించాలని ఇదివరకు సమర్పించిన వివరాల కోసమే మళ్లీ మళ్లీ వారిని తిప్పించు కోవడం, రైతులతో కసురుకోవడంలాంటివి చేయకూడదని అనిరుధ్‌రెడ్డి హితవు చెప్పారు.సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ రంగబ్యాంకులు,ప్రైవేట్‌బ్యాంకుల ప్రతినిధులతో పాటుగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌భాస్కర్,వ్యవసాయశాఖ ఏడీఏ ఆంజనేయులు పాల్గొన్నారు.